రౌండ్ టేబుల్ ఇండియాను ఆదర్శంగా తీసుకోవాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరిన్ని సంస్థలు ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అయ్యన్నపేటలో రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఎంపీపీ స్కూల్ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వ్యాపారవేత్తలంతా కలిసి రౌండ్ టేబుల్ సంస్థ ద్వారా పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. రౌండ్ టేబుల్ సంస్థ ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయలతో పాఠశాల భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, కమీషనర్ శ్రీరాములు నాయుడు, విజయనగరం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వైసీపీ నాయ కులు ఈశ్వర్ కౌశిక్, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి పాల్గొన్నారు.

విద్యార్థికి రోటరీ క్లబ్ చేయూత

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణం మల్లంపేటకు చెందిన పేద విద్యార్థిని కె.భావన నర్సింగ్ చదువుతోంది. ఈమెకు బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జేసి రాజు ఆర్థిక చేయూతను అందించారు. విద్యార్థిని విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ నందు నర్సింగ్ కోర్స్‌ను అభ్యసిస్తుంది. విద్యార్థిని హాస్టల్ ఫీజు, పుస్తకాలు కొనే స్థోమత లేకపోవటంతో రోటరీ అధ్యక్షులు జెసి రాజును సంప్రదించారు. ఆయన స్పందించి 20 వేల రూ పాయలు ఫీజు చెల్లించారు. అలాగే రెండవ సంవత్స రానికి కూడా అవసరమైన హాస్టల్ ఫీజు 25 వేల రూపాయలను రోటరీ ప్రతినిధులు శ్రీనివాసన్, శంకర రావులతో కలిసి జేసీ రాజు స్వగృహంలో విద్యార్థినికి అందించారు.

ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయింపు

విశాలాంధ్ర - కొత్తవలస: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2023-24 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించినట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. విద్యా హక్కు చట్టంలో పేర్కొన్న సెక్షన్ 12 (1) (సి) నిబంధనలు ప్రకారం సామాజిక, ఆర్థిక, వెనుక బడినవర్గాల పిల్లలకు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 25 శాతం సీట్లు ఇవ్వాలని అన్నారు. 5 నుంచి 6 ఏళ్ల వయ స్సు కలిగిన పిల్లలు ఒకటో తరగతిలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 14417 లేదా 95026 66864ను సంప్రదించాలని సూచించారు.

చెత్త నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర - చీపురుపల్లి: కర్లాంలో బాడంగి మండలానికి సంబంధించి ముగడ, గుండెపువలస, అలాగే బొబ్బిలి మండలంనకు సంబంధించి మెట్టవలస సచివాలయ సిబ్బందికి, సర్పంచ్‌లకు, గ్రీన్ అంబాసిడర్స్‌కు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఇంటి నుండి చెత్తను ఎలా సేకరించాలి, సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్‌గా ఎలా ఉత్పత్తి చెయ్యాలి అన్న దానిపై అధికారులు వివరించారు.

ఖాదర్ బాబా దర్బార్ షరీఫ్‌లో రంజాన్ పాంచ్దీన్ దోవతే ఇఫ్తార్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పవిత్ర రంజాన్ ఐదో రోజు ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో మంగళవారం సాయంత్రం 'రంజాన్ పాంచ్దీన్ దోవతే ఇఫ్తార్' కార్యక్రమం ఘనంగా జరిగింది. దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డీ. ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) ప్రేమతో అందరికీ ఇఫ్తార్ దావత్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్న ప్రసాదాన్ని అందించారు.

నేడు గంటేడ గౌరునాయుడుకు పతంజలి పురస్కారం

విశాలాంధ్ర - విజయనగరం: విజయనగరం పట్టణానికి చెందిన కెఎన్‌వై పతంజలి సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ ఏడాది ప్రముఖ కథకులు,కవి గంటేడ గౌరునాయుడుకు పతంజలి సాహిత్య పురస్కారం అందజేయనున్నామని సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని గురజాడ పబ్లిక్ స్కూల్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

చింతాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రామభద్రపురం: మండలంలోని తారాపురం గ్రామంలో చింతాలమ్మ తల్లి గ్రామ దేవత పండగలో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సిరిమానుకు గ్రామ పెద్దలు, పూజారి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో ఉదయం 9 30 గంటల ప్రాంతంలో పసుపు కుంకుమలతో మహిళలందరూ ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. మహిళలందరూ పసుపు కుంకుమలతో నింపిన నీరును సిరిమానుకు బిందెలతో పోసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ బాలుర వసతిగృహాలు సందర్శన

విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు స్థానిక బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మెనూ అమలు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని ఉదయం తెల్లవారు జామున, రాత్రి పది వరకు చదువుకోవాలని, పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్శనలో ఎస్సీ హాస్టల్ వార్డెన్, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రైవేట్ లే అవుట్ లబ్ధికే అధికార పార్టీ నేత ఆరాటం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణంలో తారకరామ కాలనీని ఆనుకుని ఉన్న ఓ ప్రైవేట్ లే అవుట్‌కు లబ్ధి చేకూర్చేందుకే అధికార పార్టీ నాయకుడు హడావుడిగా ప్రభుత్వ చెరువును కబ్జా చేసి శరవేగంగా రోడ్డు పనులు చేపడుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న ఆరోపించారు. మంగళవారం ఆక్రమణకు గురైన చీపురుబంద చెరువును పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి కమ్యూనిస్టులు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, పట్టణంలో వెనుకబడిన తారకరామ కాలనీ డ్రైనేజ్ సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు, అధికారులు హఠాత్తుగా ఈ సిమెంట్ రోడ్డు వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వర్షాల సమయంలో చెరువులో నీరు కాలనీలోకి రాకుండా ఉండేలా ప్రహరీ నిర్మించకుండా ప్రైవేట్ లే అవుట్ లబ్ధి చేకూరిచ్చేందుకు ఈ రెండో సిమెంట్ రోడ్డు నిర్మాణమే ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వెలగాడ కృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్, విజయదుర్గా యూత్ సొసైటీ విజయ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి రక్తదాన శిబిరాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, సత్య విద్యా సంస్థల సెక్రటరీ బొత్స ఝాన్సీ లక్ష్మి ప్రారంభించారు. మంగళవారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు 50 మంది, 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, జెఎన్టియు కాకినాడ ఉప కులపతి డాక్టర్ జి.వి.ఆర్.ప్రసాద్ రాజు, ఇ.సి.ఇ. విభాగాదిపతి డా. దామోదర్‌నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.సి.సి. ఆఫీసర్ మజ్జి వరలక్ష్మి, విజయ దుర్గా యువజన సంఘం అధ్యక్షురాలు కేశవపట్నం చంద్రిక, విజయ దుర్గ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం: రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఆశయమని, మహిళలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం తెర్లాం మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలానికి మూడో విడతలో 1137 స్వయం సహాయక సంఘాల్లో గల 12451మంది మహిళలకు గాను 5కోట్ల 82లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పొదుపు మహిళా సంఘాల సభ్యులకు ఆయన చేతుల మీదుగా నమూనా చెక్కును అందజేశారు.

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - గుర్ల: మండల కేంద్రంలో గల కేసలి భవనంలో ఐసీడీఎస్ కార్యాలయాన్ని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచి గుర్తింపు తేవలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తిరుపతి రావు, ఎంపీడీఓ కల్యాణి, పిఓ ఆరుద్ర, సూపర్‌వైజర్లు శకుంతల, రాధ, త్రినాథ్, ఉమా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

50 ఎకరాల్లో టమోటా పంటకు నష్టం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎస్.కోట మండలంలోని సంతగయిరమ్మపేట, తలారి, రెడ్డివాని కళ్ళాలు, వినాయకపల్లి తదితర ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల్లో టమోటా పంటకు నష్టం వాటిల్లిందని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల రైతులు మం గళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టమోటా పంటలో నీరు చేరడంతో పంట పోయిందని వాపోతున్నారు. అధికారులు వీలైనంత త్వరగా పంట నష్టం వివ రాలు సేకరించి ప్రభుత్వం ద్వారా పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నలుగురు నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - రామభద్రపురం: హత్యా ప్రయత్నం చేసిన 4 గురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేశామని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరికతోట గ్రామానికి చెందిన కర్రి శంకర్రావు పల్సర్ బైకుతో వెళుతుండగా ఈనెల 14వ తేదీన సాయి కృష్ణ కోల్డ్ స్టోరేజ్ వద్ద బొలెరో వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో శంకర్రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో ఎస్సై అదే రోజున కేసు నమోదు చేశారు. 13 రోజులు దర్యాప్తు అనంతరం అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వర్రీ శివుడు, మామిడి రామన్న, వర్రీ గౌరీ శంకర్రావు, పట్టిం గోపాలు కలిసి గతంలో జరిగిన హత్యకు బదులుగా పాత కక్షలు కారణంగా శంకర్రావును ఎలాగైనా అంతమొందించాలని ఉద్దేశంతో ఒక బోలోరా వాహనాన్ని కొనుగోలు చేశారు. ఆ వాహనంతోనే శంకర్రావును ఢీకొట్టారు. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

పంట నష్టాన్ని గుర్తించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో పంట నష్టాన్ని గుర్తించాలని, దీంతో పాటు జిల్లా శతశాతం ఇ-క్రాప్, ఇకెవైసీ, పీఎం కిసాన్, వైయస్ఆర్ యాప్ పనితీరు నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధశాఖల మండల స్థాయి అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్‌తో కలిసి నిర్వహించారు. ఈకేవైసీ పూర్తి కాని ప్రాంతాలపై దృష్టి సారించి తక్షణమే పూర్తి చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు ప్రతి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి, లక్ష్యాలు సమీక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో వర్షాలు తరుచుగా పడడం వల్ల పంట నష్టం జరిగిన ప్రాంతాలకు సంబంధిత అధికారులు వెళ్లి పంట నష్టాన్ని గుర్తించాలన్నారు. పంట నష్టంపై ప్రభుత్వం అందిస్తున్న నష్టం పరిహారంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి, రైతులు లాభం పొందేవిధంగా చూడాలన్నారు. జిల్లాలో చేపలు పెంపకం, ఫిష్ దుకాణాలు ఏర్పాట్లుపై దృష్టి సారించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య అధికారి వి.తిరుపతయ్య, జిల్లా మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి ఎల్.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఏ.ఈశ్వరరావు పాల్గొన్నారు.

బొడ్డవలస గురుకులంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు జయమణి ఆరా

విశాలాంధ్ర - సాలూరు రూరల్: మండలంలోని బొడ్డవలసలోని డాక్టరు బిఆర్ అంబేద్కర్ గురుకులంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో పలువురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి స్పందించారు. దీనిపై అన్ని వివరాలను తెలుసుకొని ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి చంద్రావతితో, పార్వతీపురం డి.ఎస్పీ సుభాష్‌తో మాట్లాడినట్లు ఆమె తెలిపారు. సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. బయట వ్యక్తులు లోపలికి వెళ్ళడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులం లోపల బీరు సీసాలు, సిగరెట్లు ఉన్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో శాంతి పూర్వక, స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని కోరారు. గాయాలు తగిలిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందజేయాలని జిల్లా కో ఆర్డినేటర్ చంద్రావతిని ఆదేశించారు.

చెత్త సంపద తయారీపై శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని పెదభోగిలి చెత్తనుండి సంపద తయారీ కేంద్రంలో రెండురోజుల శిక్షణా కార్యక్రమాన్ని పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి దేవకుమార్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పంచాయతీలలో నిర్మాణం జరిగిన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లనందు ప్రతీగ్రామంలో ప్రతీ ఇంటి నుండి సేకరించిన తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి వర్మీ కంపోస్టు తయారు చేయడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు. గ్రామ ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించగలమని చెప్పారు. ఎంపీడీఓ కృష్ణ మహేష్ రెడ్డి మాటాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు సిబ్బంది పంచాయతీ సహకారంతో కృషి చేయాలన్నారు. నేటి శిక్షణ అందుకు దోహదపడేట్టు ఉండాలని కోరారు. ఈఓపీఆర్డీ వర్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించేందుకు అందరం కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణలో తెలుసుకున్న విషయాలను ఆచరణలో చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల పరిషత్ అధ్యక్షురాలు బలగ రవణమ్మ, సర్పంచ్ జొన్నాడ తేరీజమ్మ, ఎంపీటీసీలు సురగాలి గౌరి, కుసుమం కుమారి, ఉపసర్పంచ్ కె అరవింద్, ఈఓ వెంకటరావు, సెక్రటరీ సుధారాణి, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రహదారి వెడల్పుపై స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర - కురుపాం: కురుపాంలో ఆర్ అండ్ బి శాఖ చేపడుతున్న రహదారి విస్తరణ పనులపై అధికారులు స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ధూళి కేశవరావు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్పష్టమైన సమాచారం లేకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొందని కొందరు 7 మీటర్లు అని, మరికొందరు 9 మీటర్లు అని అర్థం కాక అడుగు ముందుకు వేయలేక అవస్థలు పడుతున్నారని ఆర్ అండ్ బీ డిఈఈ స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరారు.

అకాల వర్షంతో 106 ఎకరాల్లో పంట నష్టం

విశాలాంధ్ర - కొమరాడ: మండలంలో అకాల వర్షంతో 106 ఎకరాల పంట నష్టం వాటిల్లినట్టు హార్టికల్చర్ సహాయ సంచాలకులు నిర్మల్ జ్యోతి తెలిపారు. మంగళవారం ఆర్టికల్ సంచాలకులు నిర్మల జ్యోతి మండలంలో పర్యటించి నష్టపోయిన పంటను పరిశీలించారు. కల్లికోట రైతు భరోసా కేంద్రం పరిధిలో ఇటీవలే కురిసిన వర్షాలకు నష్ట పోయిన మొక్కజొన్న పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల జ్యోతి పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 106 ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని, 111 మంది రైతులు వున్నారని తెలిపారు. ఇంకా మరో రెండ్రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని రైతులందరు అప్రమత్తం గా ఉండాలన్నారు. కోతకు వచ్చిన పంటను కోతలు వాయిదా వేసుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఇప్పటి వరకు 196 మంది రైతులకు 175.5 ఎకరాలు నష్టం వాటిల్లిందని అన్నారు. తదుపరి నష్ట పరిహార రైతుల జాబితా తయారు చేసి రైతు భరోసా కేంద్రాలలో సోషల్ అడిట్ కోసం నోటీస్ బోర్డ్‌లో పెడతారని పేర్కొన్నారు.

ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - బెలగాం: పోలవరం ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు డిమాండ్ చేశారు. పోలవరం ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలని పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్షలు చేపటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్రం ఇవాల నిండా ముంచి ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేయకుండా రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. పోలవరంపై కేంద్రం పదేపదే అన్యాయం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా చోద్యం చూస్తోందని విమర్శించారు. ప్రాజెక్టు ఎత్తును 135 అడుగులను తగ్గించి, అక్కడ 92 టిఎంసిలు నిల్వ ఉండడం వలన మన రాష్ట్రానికి ఏ రకంగాను ప్రయోజనం ఉండదని, దీనివల్ల ప్రత్యేకించి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఘోరంగా దెబ్బతింటా యన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు, నిపుణులంతా 156 అడుగుల ఎత్తు 196 టిఎంసిల నీటి నిల్వకు పోలవరం ప్రాజెక్టుకు ప్రతిపాదించినా కేంద్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. పోలవరం ఎత్తు తగ్గించడం వలన రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేవరకు సీపీఐ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, వువ్వల ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిటి నాయుడు, కూరంగి జగదీష్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దుక్క సీతారాం, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వి.సురేష్, వెంకటరావు, రంగారావు తదిరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం: వెంకంపేట గ్రామం వద్ద వేలాది మంది మహిళా సంఘం సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 3వ విడత ఆసరా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహద పడుతుందన్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మహిళలంతా ఆర్థికాభివృద్ధి చెంది మీ అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకంను తీసుకు రావడం జరిగిందన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దటం కొరకు మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ ఆసరా మొత్తం 7.98 సంఘాలలోని 78,94 లక్షల అక్క చెల్లెమ్మలకు లబ్ధి చేకూరేలా రూ.6,419,89 కోట్లు నేరుగా మన మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో మార్చి 25వ తేది నుంచి ఏప్రిల్ 5వ తేది వరకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఇస్తున్న మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా మొత్తంను కలుపుకొని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు రూ.19, 178.17 కోట్లు లబ్ధిచేకూర్చడం జరుగుతుందన్నారు. పార్టీ పరిశీలకురాలు శోభా హైమావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతని, ఏ ప్రభుత్వంలో దక్కని గౌరవం మన ప్రభుత్వంలో మహిళలకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపిపి మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ మరడాన భాగ్యశ్రీ, మండల వెలుగు సమాఖ్య అధ్యక్షులు రేవతమ్మ, పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై. తిరుపతిరావు, వైస్ ఎంపిపి లు సిద్ధా జగన్నాధరావు, పూడి శంకరరావు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

విశాలాంధ్ర - కురుపాం: ఎల్విన్‌పేట సర్కిల్ పరిధిలో ఎల్విన్ పేట, కురుపాం పోలీస్ స్టేషన్లో పరిధిలో నాటు సారాతో పట్టుబడిన 8 ద్విచక్ర వాహనాలకు వేలం పాట వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకొండ డీఎస్పీ జీవి కృష్ణారావు హాజరయ్యారు. ముందుగా డిఎస్పి కృష్ణారావు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఎల్విన్ పేట స్టేషన్ పరిధి నాలుగు వాహనాలకుగాను 49,548 రూపాయలతో వేలం పాట దక్కించుకున్నారు. కురుపాం పోలీస్ స్టేషన్‌కు సంబంధించి నాలుగు వాహనాలకు గాను 64,192 రూపాయలతో వేలంపాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ లైసెన్సు లేని మైనర్లు ఎక్కువగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎల్విన్ పేట ఎస్ఐ షణ్ముఖరావు, కురుపాం ఎస్ఐ ప్రసాద్ రావు, ఏఎస్ఐ శంకర్రావు, హెచ్ సి దొర, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మిడివలసలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మండలం జమ్మిడివలస గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బందలుప్పి పీహెచ్‌సీ వైద్యాధికారి డా. వి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి వయోవృద్ధులు, గర్భిణీలు, షుగర్, బిపి, ఆస్తమా, ఫిట్స్ మొదలగు వ్యాధులతో బాధపడుతున్న రోగులు విచ్చేసి చికిత్స చేయించుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమితమైన వారి ఇంటికి వెళ్ళి వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్రప్రసాద్, 104 సిబ్బంది ఆనందరావు, సంతోష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇటిక పండగ సందర్భంగా మంగళవారం సంగంవలస పంచాయితీ సీతంపేట గిరిజన గ్రామ మహిళలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ యమ్మల జనార్ధనరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ జీవితకాల సభ్యులు కొత్తకోట లక్ష్మణరావు, స్వచ్ఛంద సహాయకులు కోరాడ నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఆరు వాహనాలకు వేలంపాట

విశాలాంధ్ర - సీతానగరం: డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, విశాఖపట్నం ఉత్తర్వుల ప్రకారం బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్‌లో నమోదైన పాత నేరాలలో పట్టుబడిన 06 (ఆరు) వాహనాలను ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెం డెంట్ వారి ఆధ్వర్యంలో బుధవారం వేలం పాట నిర్వహించనున్నట్టు సీతానగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఎన్ఫోర్సమెంట్ ఇన్స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాలకు సీతానగరం లేదా బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ అధికారులని సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న కరాటే శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థినిలకు నిర్వహిస్తున్న కరాటే శిక్షణా తరగతులు శిక్షకులు ఏ.లక్ష్మణ రావు, బి.కిషోర్ కుమార్ సారథ్యంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. మండలంలోని వేపాడ, నీలకంఠరాజపురం, సోంపురం, బక్కునాయుడుపేటలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశా లల్లోని విద్యార్థినిల ఆత్మ రక్షణ కొరకు కరాటే శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని శిక్షకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో శిక్షకులు లక్ష్మణరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట నష్టం పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు లక్ష్మీపురం గ్రామంలో నెలకొరిగిన మొక్కజొన్న పంటను మంగళవారం మండల వ్యవసాయాధికారి సవరపు అవినాష్ పరిశీలించారు. మొక్కలు గాలులకు, వర్షాలకు విరిగి రైతు పొలంలో 33శాతం నష్టం వాటిల్లితే అటువంటి వాటిని నమోదు చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఇప్పటివరకు లక్ష్మీపురం గ్రామంలో 10 మంది రైతులకు చెందిన 10ఎకరాలు మొక్కజొన్న పంట నష్టం వచ్చిందని ప్రాథమిక అంచనాగా గుర్తించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడుకు పలువురు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు 2022వ సంవత్సరం హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, సబ్బులు, నూనెలు, దుస్తులు, చెప్పులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేసి కార్డులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వెంకటరవణ, చీపురుపల్లి సింహాచలం, నాగవంశం శంకరరావు, మామిడి శివ, నాగవంశం మాధవరావు, బి రాజేష్, ఎం శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం: 41వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం స్వర్గీయ కొమ్మినేని కిషోర్ కుమార్ ఇంటివద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంతోపాటు, నాలుగు ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవ సభను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా శాసనమండలి మాజీ సభ్యులు, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపూడి జగదీష్ , మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు పాల్గొంటారని తెలిపారు.

పట్రువాడలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - గజపతినగరం: మండలంలోని గంగ చోళ పెంట పంచాయతీ శివారు పట్రువాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అప్పల నరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జెడ్పీటీసీ గార తవుడు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, పార్టీ నాయకులు కరణం ఆదినారాయణ, గ్రామ సర్పంచ్ బోని సంగమయ్య పాల్గొన్నారు.

యువత వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డా. అవనాపు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అందరి సహకారంతో డీసీఎంఎస్ లాభాల బాటలో పయనిస్తోందని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన స్పష్టం చేశారు. గత ఏడాది 19 కోట్ల టర్నోవర్ సాధిస్తే ఈ ఏడాది 21 కోట్ల టర్నోవర్ సాధించామని చెప్పారు. డీసీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మహాజన సభలో ఆమె మాట్లాడారు. రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం జగన్ ఆశయానికి అనుగుణంగా నేడు డిసిఎంఎస్ పని చేస్తోందని అన్నారు. సభ్యుల సహకారంతో ఎన్నో అభివృద్ధి, సేవ, ఉపాధి ఇలా అన్ని రకాల కార్యక్రమాలు డిసిఎంఎస్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. భూమిని నమ్ముకున్న వారెవరూ కూడా చెడిపోలేదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వి.చినరాము నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణా దేవి, డీసీఓ అప్పలనాయుడు, మార్క్ ఫెడ్ జిల్లా అధికారి విమల, డిసిఎంఎస్ డైరెక్టర్లు, పీఏసీఎస్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయంపై వివరించారు.

30న రామనారాయణంలో సీతారామకళ్యాణం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈనెల 30వ తేదీన శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. 30వ తేదీ ఉదయం 6:30 కు సీతారాములకు పంచామృత అభిషేకాలు, ఉదయం 11 గంటలకు రామతారక మంత్ర హెూమం, సాయంత్రం ఐదు గంటలకు వైఖానస ఆగమ అనుసారముగా సీతారాముల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. 31వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, సాయంత్రం 7.30 నిమిషాలకు ఊంజల్ సేవ జరుగుతాయని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వేద పండితులు, విద్యార్థుల నడుమ వేద పఠనంతో కల్యాణం నిర్వహిస్తున్నామని అన్నారు. విశాఖపట్నంలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు గోపి నంబాళ శేషాచార్యులు వ్యాఖ్యానంతో అంగరంగ వైభవంగా జరగనుందని పేర్కొన్నారు. ఎన్‌సీఎస్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, ఎన్‌సీఎస్ సినిమా థియేటర్ నుండి ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ రామారావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి.శ్రీనివాస స్వామి, నారాయణం సీతారామయ్య, రామనారాయణం అర్చకులు పివిజె చాణక్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో విద్యార్థుల భవిష్యత్ బంగారం

టీడీపీ యువనేత గొంప కృష్ణ

విశాలాంధ్ర - వేపాడ: ప్రస్తుతం సమాజంలో నడుస్తున్న నూతన ఒరవడికి అనుగుణంగా ఉన్నతమైన విద్యను అభ్యసించినచో విద్యార్థులు బంగారు భవిష్యత్తును పొందుతారని శృంగవరపు కోట నియోజకవర్గం టీడీపీ యువ నేత, తానా సభ్యులు గొంప కృష్ణ అన్నారు. మండలంలోని వావిలపాడు, నీలకంఠ రాజపురం, వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాల, అలాగే వేపాడ, సోంపురం, బొద్దాం, కేజీ పూడిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలుర వసతి గృహంలో 10తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, నియోజకవర్గ ఎస్‌డీటీఎస్ గణేష్, నాయకులు మంచిన అప్పలసూరి, శానాపతి అప్పారావు, కోటాన అర్జునరావు, సిరికి రమణ సూర్యనారాయణ, ఎర్ర ప్రగడ సూర్యం, తాడి కృష్ణ, నిరుజోగి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన అధికారంలోకి రావాలి

జనసేన పార్టీ నాయకులు గురాన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన పార్టీ అధికా రంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. మంగళ వారం గురాన అయ్యలు సమక్షంలో విజయనగరం పట్టణంలోని 1, 7, 12, 15, 18, 47 వార్డులకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేనకు యువత అండగా నిలబడడం అభినందనీయమన్నారు. కొత్తగా పార్టీలో చేరినవారు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో వై.సురేష్, పి.వెంకటరావు, ఎస్.కె.మలానా, ఆర్.లోకేష్, ఆర్.అచ్యుత్, ఎస్.అనిల్ కుమార్, బాబు, ఎస్.వెంకటేష్, కె.హర్షవర్ధన్, హుస్సేన్, ఎస్.శేఖర్, కళ్యాణ్, జి.కిరణ్, టి.గోపి, కె.శ్రీకాంత్, సాయిదత్, జి.అరుణ్, రమేష్, జి.కుమార్, పి.సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎంటి రాజేష్, ఎం.పవన్‌కుమార్, అరవింద్‌కుమార్, వెంకటేష్, అయ్యప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలకు ప్రత్యేక కార్యాచరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సామాజిక సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.భాస్కర రామ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోటరీ అక్షరాస్యత, మహిళల ఉపాధి, గ్రామీణ పట్టణ ప్రాంతాల వారికి విద్య, వైద్య సదుపాయాల కల్పన, రక్షిత త్రాగు నీరు అందించడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. విద్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గత ఐదేళ్లగా విజయనగరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ లక్షల రూపాయలు హెచ్చించి బెంచీలను సమకూర్చడం జరిగిందన్నారు. ఏటా లక్షలాది రూపాయల నిధులు సేకరించి పోలియో నివారణకు ఖర్చు చేస్తున్నామన్నారు. త్రాగునీటి కల్పన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో జిల్లాలో సుమారు 80 లక్షల రూపాయలతో మినీ రక్షిత నీటి పథకాలను ఏర్పాటు చేశామన్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మినీ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణాజిల్లా వరకు గల రోటరీ డిస్ట్రిక్ట్ పరిధిలో ప్రతినెల ఎజెండా ప్రకారం సామాజిక ప్రయోజన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో రోటరీ అధ్యక్షురాలు ఉమా బాలాజీ, కార్యదర్శి సూర్య లక్ష్మి, సహాయ గవర్నర్ డాక్టర్ తిరుమల ప్రసాద్, జి వినోద్, డాక్టర్ బి రాధిక రాణి, డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: విజయనగరం పట్టణం గంట స్తంభం వద్ద ఈనెల 26వ తేదీ సాయంత్రం ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్ఐ హరిబాబు నాయుడుపై దౌర్జన్యం చేసి, విధులకు ఆటంకం కలిగించిన లంకా పట్టణానికి చెందిన సోము శంకరరావును మంగళవారం అరెస్టు చేసి, రిమాండుకి తరలించినట్లు సిఐ బి.వెంకటరావు తెలిపారు. నిందితుడి స్నేహితుడు రమేష్ మద్యం సేవించి ఆటో నడుపుతూ, డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడగా, నిందితుడు సోము శంకరరావు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ హరిబాబు నాయుడును అడ్డగించి, దౌర్జన్యం చేస్తూ, చంపుతానని బెదిరించినట్లుగా ఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, నిందితుడు సోము శంకరరావును అరెస్టు చేసినట్లు సిఐ వెంకటరావు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని కళాసి మృతి

విశాలాంధ్ర -కొత్తవలస: మండలం లోని అడ్డూరి వాని పాలెం గ్రామంలో గల సిమెంట్ గొడౌన్ వద్ద సోమవారం రాత్రి 12 గంటల సమయంలో లారీ లో ఉన్న సిమెంట్ ను కలాసీలు అన్లోడ్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీ కొట్టడంతో, నరపాం గ్రామానికి చెందిన గంగ్రెడ్డి స్వామి నాయుడు అక్కడకక్కడే మృతి చెందినట్లు సి.ఐ. బాల సూర్యారావు తెలిపారు. ప్రమాదంలో గాయ పడ్డ లారీ డ్రైవర్ ను చికిత్స నిమిత్తం విశాఖ లో గల కె.జి.హెచ్.కు తరలించినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో మంగళ వారం అంగన్‌వాడీ సిబ్బందికి పోషకాహార పిండి వంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వంలో చిన్నారులకు, గర్భిణీలకు ఏఏ రకాల పదార్థాలను పెట్టాలి, పిండి వంటలను తయారు చేసి ఈ కార్యక్రమంలో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పల నాయుడు చేతుల మీదుగా కేకు కట్ చేసి సంబరాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో శంభంగి వేణు, ఎంపీపీ ఎస్.ఉమాలక్ష్మీ, ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రతినిధి గర్భాపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని జోగమ్మపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో బాలికల ప్రవేశానికి, 7,8,9 తరగతుల్లో మిగులసీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనదని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గొట్టాపు హరిత తెలిపారు. దరఖాస్తులను ఈనెల 21 నుండి ఏప్రిల్ 20 వరకు ఆన్‌లైనులో చేసుకోవాలని కోరారు. http://apkgbv.apcfss.in వెబ్‌సైటు ద్వారా పొందవచ్చునని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ పంపబడుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం మండలాల్లో ఉండే కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ప్రత్యేకాధికారిణిలను సంప్రదించాలని హరిత కోరారు.

కంటిఅద్దాలు పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం: వైయస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా తెర్లాం మండలంలో వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా మంజూరైన కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పల నాయుడు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ గర్భాపు ఉర్థు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, వైసీపీ నాయకులు నర్సుపల్లి బాబ్జిరావు, తెంటు సత్యం నాయుడు, మర్రాపు జగన్నాధం,బోను అప్పలనాయుడు, గర్భాపు రామా రావు, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, తహశీల్దార్ రాజే శ్వరరావు, ఎంపీఎం, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని ఎస్.కోట, బొడ్డవర, వెంకట రమణ పేట, పోతనాపల్లి, సంతగయిరమ్మపేట, వినాయకపల్లి తదితర ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షం కారణంగా కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా గత నాలుగు రోజులుగా గాలులతో కురుస్తున్న వర్షాలకు మామిడి, జీడి మామిడి పంట కూడా రాలిపోయి నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చింతాడలో 104 వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - జామి: మండలంలోని జామి పీహెచ్‌సీ పరిధిలో ఉన్న చింతాడ గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా. ఎస్. భాగ్యరేఖ ఆధ్వర్యంలో 104 వైద్యుడు డాక్టర్ జి.కుశాల్, ఇతర వైద్య సిబ్బంది రోగులను తనిఖీ చేశారు. గ్రామంలో 54 మందికి బిపి, షుగర్‌తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. వారికి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను, రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శివలక్ష్మి, ఏఎన్ఎం సన్యాసమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఎం. సన్యాసినాయుడు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణ నిమిత్తం విజయవాడ వాస్తవ్యులు రూ.లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్‌విజి శ్రీనివాసరావు, డి.రవి, ఒమ్మి రమేష్ లకు అందించారు.

రాష్ట్ర ఆర్ఎంపీ మెంబర్స్ డిక్లరేషన్ ఫారం ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: స్థానిక పిఎస్ఆర్ కాంప్లెక్స్ ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఆర్ఎంపి మెంబర్స్ స్టేటస్ డిక్లరేషన్ ఫారంను రాష్ట్ర ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కంబాల బాబురావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రూపొందించిన ఎంఎస్‌డీఎఫ్ ఫారాన్ని జిల్లాలో వున్న ఆర్ఎంపీలు రాష్ట్ర సంఘంలో నమోదు కావాలని కోరారు. రాష్ట్రంలో ఎంతో మంది సభ్యులు ఉన్నారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని జోనల్ అధ్యక్షులు జంగం జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కోట్ల పైడిరాజు ,ఉపాధ్యక్షులు రామ్మూర్తి రాజు, ముత్యాల రావు, కోశాధికారి ఉమాశంకర్ ప్రతినిధులు అల్లాడ త్రినాద చౌదరి, శ్రీనివాస్ దివాకర్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందే

విశాలాంధ్ర - శృంగవరపుకోట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గాను ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్ పిలుపునిచ్చారు. ఎస్.కోటలోని మహాత్మాగాంధీ పార్కు ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్, కంటిన్జెన్సీ వర్కర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగపు హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దిల రమణ, చెలికాని ముత్యాలు, సామమ్మ విమల, రమణమ్మ, అనురాధ, బుచ్చన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే శత శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - వేపాడ: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే పది పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణతతో పాటు మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా సమన్వయ అధికారి బి.చంద్రావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. అలాగే ఇంటర్ విద్యార్థుల పరీక్షలపై పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణిని, సిబ్బందిని ఆరా తీశారు. అదేవిధంగా టెన్త్ విద్యార్థులకు పరీక్షలు ఎలా రాయాలి అన్న విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధించాలన్న కృషి, పట్టుదల ఉంటే విజయం మనకి సొంతం అవుతుందని విద్యార్థినులకు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాలను పాఠశాల వసతులను పరిశీలించిన ఆమె సంతృప్తం వ్యక్తం చేశారు.

మొక్కజొన్న రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పాచిపెంట: రాబోయే మూడు రోజుల్లో అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ప్రస్తుతం ఉన్న మొక్కజొన్న పంటపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని మొక్క జొన్న పంటలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పాచిపెంట వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు అన్నారు. పంట నష్టం వాటిల్లితే వెంటనే సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయ కునికి తెలియజేయాలని కోరారు. ఆరుబయట ఆరబెడుతున్న మొక్కజొన్న గింజలను సరైన జాగ్రత్తలతో కప్పి ఉంచాలని ఒకవేళ తడిచినట్లైతే ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయడం ద్వారా మొలక రాకుండా నాణ్యత దెబ్బతినకుండా వారం రోజులు కాపాడు కోవచ్చని తెలిపారు. కర్రివలసలో రైతు కుమార్ తన పొలంలో చల్లుతున్న నవధాన్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ ప్రతినిధులు యశోదమ్మ, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర - గుర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉపాధి హామీ పథకంకు సంబంధించి మండల స్థాయిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీడీ శారదదేవి హాజరయ్యారు. మండలంలో 42 పంచాయితీలలో జరిగిన పనులపై గ్రామస్థాయిలో జరిగిన తనిఖీలను పరిశీలించారు. గ్రామస్థాయిలో తనిఖీలు నిర్వహించిన అధికారులు వాటి వివరాలను అధికారులకు తెలిపారు. గ్రామాలలో అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎక్కువగా మొక్కలు చనిపోయాయని నివేదించారు. అలాగే కొంతమంది క్షేత్ర సహాయకులు 100 రోజులు పని దినాలు పూర్తి అయిన వారికి పని కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, డిఎల్‌డిఏ చైర్మన్ బెల్లన బంగారు నాయుడు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, అంబళ్ళ చిన్నరావు, క్లస్టర్ ఎపిడి లక్ష్మణరావు, డీవీఓ రవీంద్ర, ఎంపిడిఓ కల్యాణి, ఎపిఓ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీడి పంటను ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: జీడి పంట కిలో గిట్టుబాటు ధర రూ.200గా నిర్ణయించి ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జీడీ రైతులు, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ జీడి రైతుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. జీడి మామిడి రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి జీడి రైతు పంటను కిలో రూ.200, 80కేజీల బస్తా రూ.16000, బయట మార్కెట్ అనుగుణంగా మద్దతు ధర నిర్ణయించి ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉత్తరాంధ్రలో జీడీ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జీడి రైతుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు మర్రాపు సూర్యనారాయణ, మోహన్‌రావు, విజయనగరం జిల్లా నాయకులు, రాంబాబు రాజు, జె.గౌరీష్, పలు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - మెంటాడ: పాదయాత్రలో అక్క చెల్లెమ్మల అండగా ఉంటామని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే రెండు విడతలు వైయస్సార్ ఆసరా పథకం కింద మహిళలు ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఉపముఖ్యమంత్రి, గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు. మంగళవారము మెంటాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడో విడత ఆసరా పథకం చెక్కును పీడిక రాజన్న దొర అందజేశారు. డిఆర్‌డిఎ పి డి కళ్యాణి చక్రవర్తి అధ్యక్షతన జరిగిన వైయస్సార్ ఆసరా మూడో విడత క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీడిక రాజన్న దొర మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మూడో విడత వైయస్సార్ ఆసరా పథకం కింద 788 సంఘాలకు 3 కోట్ల 78 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో 11 కోట్ల 32 లక్షలు మహిళా సంఘాల సభ్యులకు తమ బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మెంటాడ కస్తూర్బా గాంధీ విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. డిఆర్డిఏ పిడి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో శృంగవరపుకోట, గరివిడి మండలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జి.దేవుడు బాబు, ఏసీ లక్ష్మీ నాయుడు, తాసిల్దార్ రాజబాబు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, మెంటాడ వైద్యాధికారి శృతి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమణి, గృహ నిర్మాణ శాఖ ఏఈ దేవిడ్ ప్రసన్నకుమార్, ఉపాధి ఈసి దుర్గాప్రసాద్, ఏపీఎం, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, పి. దుర్గ, జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు తాడ్డి రామచంద్రరావు, గజపతినగరం మాజీ ఏఎంసీ చైర్మన్ పోరిపిరెడ్డి, అప్పలనాయుడు, మెంటాడ సర్పంచ్ రేగిడి రాంబాబు, సర్పంచులు మహంతి రామ నాయుడు, బాయి అప్పారావు, రాయి పల్లి రామారావు, కలిశెట్టి సూర్యనారాయణ చొక్కాకు సన్యాసి నాయుడు, జయతి మల్లికార్జున స్వామి వారి దేవాలయం చైర్మన్ గేదెల సత్యమనాయుడు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి పండుగ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని తామరఖండి గ్రామంలో సోమవారం నుండి ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం సిరిమాను సంబరం అంబరాన్ని తాకేల నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మతల్లికి జేజేలు అంటూ సిరిమాను రథంపైకి అరటిపండ్లు విసురుతూ చీరలు చూపి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ మూడేళ్లకు ఒకసారి గ్రామంలో పండుగని జరుపుకుంటామని, అమ్మతల్లి ఆశీస్సుల వల్లే పంటలు బాగా పండి, అంతా ఆరోగ్యంగా ఉంటున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, పటాసు సామాగ్రిని కాలుస్తూ యువత కేరింతలు కొడుతుంటారు.

గడప-గడపకూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని 20వ డివిజన్ శాంతినగర్ ప్రాంతంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ప్రజలు స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ముస్లిములు తమ సాంప్రదాయ రీతిలో సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము అందిస్తున్న పథకాల పట్ల అడిగి తెలుసుకున్నారు. పింఛన్, ఆసరా, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన వంటివి సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళుతుంటే ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో ప్రభుత్వ పథకం అందడంతో వారి ఆనందంలో అవధులు లేకుండా ఉన్నాయన్నారు. అవినీతి, లంచగొండితనం లేకుండా నేరుగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో అందే విధంగా చేస్తూ ఆదర్శ పాలనకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. స్థానిక కార్పొరేటర్ తవిటి రాజు మాట్లాడుతూ తమ డివిజన్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్న తీరు ఇంటింటికి వెళ్లి అడుగుతున్న పరిస్థితుల్లో ప్రజల నుండి సంతోషం వ్యక్తం కావడంతో పాటు ఆదరణ పెరుగుతుందన్నారు. ఇదే ఒరవడితో రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై మరింత అభిమానం చూపుతూ ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి, 21 డివిజన్ కార్పొరేటర్ కనకల నాగవల్లి, వైసిపి నాయకులు సూరిబాబు, కనకల గిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవత పండుగకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర - సీతా నగరం: మే నెల రెండో వారంలో జరగనున్న సీతా నగరం బోగితల్లి అమ్మవారి పండుగకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే జోగారావును కమిటీ సభ్యులు కలసి ఆహ్వానించారు. మంగళ వారం సీతానగరం, పెదబోగిలి, అప్పయ్యపేట, బుడ్డిపేట గ్రామాలకు చెందిన కమిటీ సభ్యులంతా కలిసి ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి అయనను రావాల్సిందిగా కోరారు. ఈ సంధర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలైన రోడ్లు, కాలువల గూర్చి ఎమ్మెల్యేకు వివరించి పరిష్కారం చేయాలని కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో నియోజకవర్గంలో సమస్యలు గూర్చి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను గూర్చి మూడుసార్లు ప్రసంగించిన ఆయనను వారంతా అభినందించారు.

డార్మెటరీలో సొమ్ము కాజేసిన నిందితుల అరెస్టు

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్: విజయవాడకు చెందిన ప్లైవుడ్ వ్యాపారి కే.చిట్టి బాబుకి చెందిన 95 వేల రూపాయల నగదును కాజేసిన నిందితులను అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సీఐ బి.వెంకట్రావు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ప్లైవుడ్ వ్యాపార నిమిత్తం విజయనగరం వచ్చిన చిట్టిబాబు ఆర్టీసీ కాంప్లెక్స్ లో గల డార్మెటరీ లాకర్లో దాచిపెట్టిన 95 వేల రూపాయల నగదు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు ఈ నెల 8న ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న విజయనగరం పట్టణానికి చెందిన బిపి కుమార్, పెందుర్తికి చెందిన జి. శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరానికి పాల్పడినట్లు అంగీకరించారని సీఐ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 90 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నేడు టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రమైన వేపాడలో టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహి ంచడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో వేపాడ వల్లంపూడిలో ఉన్న స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరపబడుతుందన్నారు.

పార్వతీపురం: టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహిస్తామని పార్వతీపురం పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్, దొగ్గ మోహన్‌లు తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవిలు హాజరు కానున్నారని చెప్పారు.

బలిజపేటలో...

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక విజయోత్సవ వేడుకలను బలిజిపేట పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తామని మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్, టీడీపీనేత వాడాడ రాము, అరకు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు బూరాడ రామ్మోహనరావు,అరసాడ బలిజిపేట, వంతరం ఇంచార్జిలు ఎస్ రాంబాబు, గుల్ల బాబ్జి, ఎస్ విశ్వేశ్వర రావులు తెలిపారు. టీడీపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

31న పట్టుబడిన పీడీఎస్ బియ్యం వేలం

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో సంయుక్త కలెక్టర్ విజయనగరం వారి ఆదేశాలు మేరకు తెర్లాం ఎం. ఎల్. ఎస్. పాయింట్ వద్ద వివిధ పౌరసరఫరాల కేసుల్లో సీజ్ చేసి భద్రపరిచిన పిడిఎస్ బియ్యం 428.05 క్వింటాలు ఈనెల 31వ తేదీన వేలం వేయనున్నట్లు తహశీల్దార్ డి.రాజేశ్వరరావు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనవలసిన వ్యక్తులు 2000/- రూపాయలు ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును అని తెలిపారు.

విద్యార్థులకు స్టీలు గ్లాసుల పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ: మండల ంలోని చినగుడిపాల సర్పంచ్ భోజంకి రామునాయుడు ఇచ్చిన మాట నిలుపుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. నీలక ంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన చినగుడిపాల సర్పంచ్ అక్కడి విద్యార్థులు ప్లాస్టిక్ గ్లాసుల్లో రాగిజావ తాగుతున్న దృశ్యాన్ని చూసి చలించి స్టీలు గ్లాసులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన దృఢమైన 100స్టీలు గ్లాసులను కొనుగోలు చేసి మంగళవారం ఉపాధ్యాయులు, పలువురు నాయకుల సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చప్ప కృష్ణారావు, మాజీ సర్పంచ్ వేచలపు నాయుడుబాబు, ఉపసర్పంచ్ లండదేముడు, స్కూలు కమిటీ చైర్మన్ లండ అప్పన్న, కోట అప్పలనాయుడు, బంటు శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏర్పాటుకు దరఖాస్తులు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఏర్పాటుకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆమోదం తెలిపిందని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.సాయికళ్యాణ్ చక్రవర్తి మంగళవారం తెలిపారు. ఈ కౌన్సిల్లో నియమించబడే వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు కేటాయించిన కేసులను మాత్రమే ఉచితంగా వాదించాలని స్పష్టం చేశారు. లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఏర్పాటుకు మూడు స్థాయిలలో న్యాయవాదులు ఏర్పాటుకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. (1)చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఏర్పాటుకు 10 ఏళ్ళ పాటు క్రిమినల్ కేసులని వాదించే అనుభవం, (2)డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఏర్పాటుకు కనీసం ఏడేళ్ల అనుభవం, (3)అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్కు మూడేళ్ల అనుభవం కలిగిన న్యాయవాద అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలు కోసం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఏపీఎస్ఎల్ఎస్ఏ) వెబ్సైటు https://apslsa. ap.nic.in, విజయనగరం జిల్లా కోర్టు వెబ్సైటు https://districts.ecourts. gov.in/vizianagaram వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందాలన్నారు. దరఖాస్తులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం కార్యాలయం పని చేసే సమయంలో అందజేయాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీలోగా దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జడ్జి పేర్కొన్నారు.

సెల్ టవర్లను అందుబాటులోకి తేవాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలోని మొబైల్ టవర్లను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మొబైల్ టవర్లు అందుబాటులోకి రావడం వలన గిరిజన ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. జిల్లా స్థాయి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కమిటి సమావేశం, మొబైల్ టవర్ల ప్రగతి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. రిజర్వ్ అటవీ ప్రాంతంలో 47 ప్రదేశాల్లో మొబైల్ టవర్ల నిర్మాణానికి అనుమతి ఇస్తూ కమిటీ తీర్మానించింది. పేద గిరిజనుల సంక్షేమానికి, వెనుకబడిన, సుదూర ప్రాంతాల అభ్యున్నతికి సమాచార సాంకేతిక మౌలిక సదుపాయాలు వినియోగం, కమ్యూనికేషన్ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని రెవిన్యూ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, కమిటీ సభ్యుల అభిప్రాయాలు తీసుకుని టవర్ల నిర్మాణానికి తీర్మానాన్ని కమిటీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ ప్రాధాన్యతను టెలికాం సంస్థలు గుర్తించి టవర్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఏ నెట్ వర్క్ అయినా ప్రజలు ఉపయోగించుకునే పరిస్థితి ఉండాలన్నారు. సమస్యలు తక్షణం పరిష్కరించుటకు పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని సంప్రదించాలని చెప్పారు. జియోప్రతినిధి సత్య తమపనులను వివరించారు. జియ్యమ్మవలస మండలం గొర్లి, పాచిపెంటమండలం కుంతంబడేవలస, కురుపాం మండలం పెల్లివలస, రంగుపురం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన టవర్ల నుండి ఇప్పటికే మొబైల్ సిగ్నల్స్ విడుదల చేశామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, అటవీ, ఇవిడిసి ఎల్, బి.ఎస్.ఎన్.ఎల్, జియో, ఎయిర్ టెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

28 మద్యం సీసాలతో ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర - బొబ్బిలి : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో బాడంగి మండలం పరిధిలో గజరాయని వలస గ్రామానికి చెందిన జామి దాసు, సత్యవరపు రవి కుమార్ అను వ్యక్తులు అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తుండగా 28 మద్యం సీసాలతో పట్టుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు విలేకరులకు తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలు, నాటుసారా విక్రయిస్తే 9440902372 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ దాడుల్లో సిబ్బంది మాధవి, చంద్ర ప్రసాద్, జయరామ్‌లు పాల్గొన్నారు.

ఆటోల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేస్తే చర్యలు

విశాలాంధ్ర - విజయ నగరం క్రైమ్: ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ లు, డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పట్టణంలోని పలు కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎల్. మోహన్ రావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోల్లో స్పీకర్లు ఏర్పాటు చేసి, శబ్ద కాలుష్యం చేస్తూ, మిగతా వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని తొలగించినట్లు తెలిపారు. ప్రతీ వాహనదారుడు నిబంధనలు మేరకు నడుచుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. పెద్ద స్పీకర్లు ఏర్పాటు చేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని, ఇటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని డిఎస్పీ హెచ్చరించారు.

ప్రేమజంట ఆచూకీ లభ్యం

ఇరువురికి పెళ్లి చేస్తామని పోలీసుల సమక్షంలో తల్లిదండ్రుల హామీ

విశాలాంధ్ర - జామి: మండలంలోని చింతాడ గ్రామం నుంచి కొద్దిరోజుల క్రితం అదృశ్యమైన ప్రేమ జంట ఆచూకీని జామి పోలీసులు కనుగొన్నారు. వివరాల్లోకి వెళితే చింతాడ గ్రామానికి చెందిన జిన్నల లత(19) అదే గ్రామానికి చెందిన రామతోట ఎర్ని నాయుడు నాలుగేళ్లగా ప్రేమించుకున్నారు. ఇటీవల లతకు తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూడడంతో ఆందోళన చెందిన వీరు ఇద్దరు ఈనెల 25న ఉదయం గ్రామం నుంచి పరారయ్యారు. ఈ మేరకు లత తల్లిదండ్రులు జామి పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై జి. వీరబాబు కేసును దర్యాప్తు చేశారు. మాయమైన జంట అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆల యంలో వివాహం చేసుకుని, అనంతరం అక్కడ నుంచి విజయవాడ శ్రీ కనకదుర్గ ఆలయానికి దర్శనానికి వెళ్లారు. వీరు విజయవాడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వీరికి ఫోన్ చేసి జామి స్టేషన్కు రావాలని, మీకు అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఇరువురి ప్రేమికులు జామి పోలీస్ స్టేషన్కు మంగళవారం ఉదయం హాజరయ్యారు. ప్రేమ జంటను పోలీసులు మం డల మెజిస్ట్రేట్ అయిన తాసిల్దార్ జి. హేమంత్ కుమార్ వద్ద హాజరు పరిచారు. వీరి నుంచి వ్యక్తిగతంగా స్టేట్మెంట్ తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఇరువురి తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరికి పెళ్లి చేసేందుకు ఇరు వర్గాల తల్లిదండ్రులు అంగీకరించడంతో వారిచేత పోలీసులు పూచీ కత్తులు తీసుకున్నారు. ప్రేమికులు ఇద్దరినీ తల్లిదండ్రులకు అప్పగించారు.

30న వాహనాల వేలం

విశాలాంధ్ర - బొబ్బిలి ,: ఈనెల 30వ తేదీ గురువారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయుటకు ఉన్నతధికారులు ఆదేశాలు జారీ చేసారని, ఈ వేలంపాట విజయనగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శైలజా రాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

భర్త వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం : భర్త వేధిస్తున్నాడని గృహిణి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మంగళ వారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మక్కువ మండల కేంద్రానికి చెందిన శ్రీకాకుళం కనక మహాలక్ష్మికి శ్రీనివాసరావుతో వివాహం జరిగి తొమ్మిది నెలలయింది. సంక్రాంతి పండుగ నుండి భర్త శ్రీనివాసరావు కట్నం కోసం సూటిపోటి మాటలతో మానసికంగా వేధిస్తున్నాడు. మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి విషయాన్ని తన సోదరుడుకి తెలపగా అతను ఫోన్‌లో శ్రీనివాసరావుకు తెలిపాడు. వెంటనే మక్కువ పి.హెచ్.సికి తీసుకొని వెళ్ళగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనం ద్వారా అత్తమామలు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

1న శ్రీ గురు నారాయణ కళాపీఠం వార్షికోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీ గురు నారాయణ కళాపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వచ్చేనెల 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బిఏ నారాయణ చెప్పారు. మంగళవారం పట్టణంలో ఒక ప్రైవేట్ హెూటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగీత, సాహిత్యాలకు విజయనగరం శాశ్వత చిరునామాగా నిలుస్తుందని, గురు నారాయణ కళాపీఠం పీఠం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ ఒకటో తేదీన ఆనందగజపతి ఆడిటోరియంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి వార్షికోత్సవం వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ పసభాపతి విజయనగరం శాసనసభ్యులు, కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొంటారని చెప్పారు. ఇందులో భాగంగా సన్మాన గ్రహీతగా, ప్రఖ్యాత చలనచిత్ర సంగీత దర్శకులు మాధవ్ పెద్ది సురేష్ తో పాటు కళా పీఠం ప్రాంతీయ కార్యదర్శిగా ఉన్న ప్రముఖ వెండి తెర, బుల్లితెర నటీమని వడాల కళ్యాణి(కరాటే కళ్యాణి), ప్రముఖ నేపథ్య గాయని కళాపీఠం బంధువు, సురభి శ్రావణి కూడా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. (మధురమే సుధా గానం) అనే సినీ జానపద లలిత సంగీత విభావరి కార్యక్రమాలతో సభా ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ కార్యదర్శి నడిపేన శ్రీనివాసరావు, అధ్యక్షులు డాక్టర్ జి సన్యాసమ్మ, కోశాధికారి బి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలను తహసీల్దార్, ఎంపీడీవోలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు హాజరు ,రికార్డులను ,పౌష్టికాహారం అందిస్తున్న తీరు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం కురుపాం మేజర్ పంచాయతీ పూతిక వలస అంగన్వాడీ కేంద్రం ను తహశీల్దార్ రమేష్ కుమార్ ,ఆర్ ఐ ప్రసాద్ తదితరులు తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ను పరిశీలించారు. అలాగే ఎంపీడీవో నాగేశ్వరరావు గుమ్మ ,మొండెంఖల్ అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు.

భర్త ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బెలగాం : భార్య రాజీకి రావడంలేదని భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం ఎంఆర్ నగరం గ్రామానికి చెందిన బెహరా విశ్వనాథంకు వెంకటలక్ష్మి తో వివాహమై రెండు సంవత్సరాలయింది. ఒక సంవత్సరం తరువాత వెంకటలక్ష్మి తన కన్నవారింటికి వెళ్ళిపోయి అతనిపై, అతని తల్లితండ్రులపై గృహహింస చట్టం క్రింద కోర్టులో కేసు వేసింది. వాయిదాలు జరుగుతున్నాయి. రాజీకి ప్రయత్నించినా రాజీకి రాకపోవడంతో మనస్థాపం చెంది చనిపోవాలని నీటిలో ఎలుకల మందు కలుపుకుని సేవించగా వాంతులు చేసుకోవడంతో గమనించిన అతని తల్లి విషయం తెలుసుకుని ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

అవనాపు విక్రమ్‌కు సత్కారం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపి యువజన విభాగం జోనల్ ఇంచార్జ్‌గా నియమించబడ్డ అవనాపు విక్రమ్‌ని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ (డిసిఎమ్ఎస్) డైరెక్టర్లు మరియు పి ఏ సి ఎస్ సభ్యులు సత్కరించారు. విక్రమ్ నాయకత్వంలో వైసీపి యువజన విభాగం ను పటిష్ట పరచాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ ఎల్లపుడూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, సీఎం జగన్మోహన్ రెడ్డి అడుగు జాడల్లో నడుచుకుంటామన్నారు . ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు , డీసీఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన మరియు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - కురుపాం: కురుపాం కస్తూరిభా బాలికల విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరంనకు సంబం ధించి ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో చేరేందుకు అర్హత కలిగి ఉండి ఆశక్తి గల అభ్యర్థులు నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ ఐ.కిరణ్ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ http://apkgbv.apcfss.inకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 7901098519ను సంప్రదించాలని సూచించారు. ఆధార్, రేషన్ కార్డులు, ఫోన్ నంబర్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, మార్కులు జాబితా సమర్పించాలని కోరారు. కురుపాంలో 40 ఎంపీసీ సీట్లు ఉన్నాయని తెలిపారు.

మౌనిక కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - పార్వతీపురం: సోమవారం కురిసిన అకాల వర్షం కారణంగా బహిర్భూమికి వెళ్లిన సమయంలో పిడుగుపడి మరణించిన వెంకంపేట గ్రామానికి చెందిన పి.మౌనిక కుటుంబసభ్యులను మంగళవారం పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బొబ్బిలి చిరంజీవులు పరామర్శ చేశారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయనతోపాటు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, పార్వతీపురం మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి చంద్రమౌళిలు అన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో స్థానిక గిరిజన సామాజిక భవనంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పీ రంగలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడీ కార్యకర్తలకు పోషక ఆహార పక్షోత్సవాలు మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు నిర్వహణలో భాగంగా అవగాహన సదస్సు మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గుజ్జువాయిలో 104 వైద్య శిభిరం

విశాలాంధ్ర - కురుపాం: మండలంలోని గుజ్జువాయి లో 104 ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించారు , ఈ సందర్భంగా మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ బి.ప్రజ్ఞ 60 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, హెల్త్ విజిటర్ కే పెంటమ్మ. ఎం ఎల్ హెచ్ పి.మహేశ్వరి ఏఎన్ఎం సుఖవాసి . హెల్త్ అసిస్టెంట్ రామారావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బిజెపి పాలకొండ నియోజకవర్గం ఇన్చార్జిగా హిమరిక

విశాలాంధ్ర -సీతంపేట: పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా ప్రసాదరావును ప్రకటిస్తూ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ప్రకటనలో తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందే విధంగా కార్యకర్తలను తయారుచేసి బిజెపి పార్టీ జెండా నియోజకవర్గంలో ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసాద్ పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ నియామకం పట్ల బిజెపి పార్టీ నాయకులు కోరంగి అజయ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.